1962లో ఎన్.టి. రామారావుగారి ప్రోత్సాహంతో, "నన్ను దోచుకుందువటే" అనే గీతంతో సినీరంగ ప్రవేశం చేసిన సి.నా.రే. ఆ తరువాతి కాలంలో సుమారు 3,500 పై చిలుకు సినీగీతాలు రచించారు. 2003లో రాష్ట్ర ప్రభుత్వ పురస్కారమైన నంది అవార్డుతో పాటుగా మరెన్నో పురస్కారాలను, అవార్డులను గెలుచుకున్నారు. జ్ఞానపీఠ్ పురస్కారంతోపాటు పద్మశ్రీ, కళాప్రపూర్ణ రాజ్యలక్ష్మీ విశిష్ఠ పురస్కారం, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, భారతీయ భాషా పరిషత్, సోవియట్ యూనియన్ "నెహ్రూ మరియు ఆసాన్ పురస్కారాలతోపాటు ఆంధ్ర, కాకతీయ, నాగార్జున, అంబెద్కర్, మీరట్ విశ్వవిద్యాలయాలు వారికి గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశాయి.

గత 25 సంవత్సరాలుగా వారు లేని సాహిత్య, సాంస్కృతిక సభలు జరగలేదనడం అతిశయోక్తికాదు. ఆయనకు ఎందరో శిష్య పరంపర, ఆయనే నడిచే విశ్వవిద్యాలయం. ఏ చిన్న వ్యాసం వారి సాహితీ సేవను కోడను అద్దంలో చూపే దుస్సాహసం మాత్రమే. వారి ప్రస్తుత నివాసం జూబిలీహిల్స్, హైదరాబాద్.

# కవితలు

## ఊహ....

మొదటి బహుమతి పొందిన కవిత
– శ్రీమతి **పూర్ణిమ తుమ్మల**

ఊహల్లో ఊహ
వైవిధ్యంతో ఊహ, ఊహించిందేఊహ....
పిల్లలపై తల్లి ఊహ ఇలా....
పెదవులు నావైనా....
చిట్టి పలుకులు పిల్లలవి కదా....!!!
గుండె నదైనా...
గలగల చప్పుళ్ళు పిల్లలవి కదా....!!!
ఎంత చక్కటి ప్రియమైన ఊహ.... ఊహల్లో ఊహ...

మరి తండ్రి ఊహో....
కన్నులు నాపైనా....
కలలు పిల్లలవి కదా....!!!!
అడుగులు నాపైనా....
గమ్యం పిల్లలది కదా....!!!
ఎంత ఆత్మీయమైన ఊహ..... ఊహల్లో.... ఊహ...

పిల్లలు ఏమనుకుంటున్నారో....
మా అడుగులు సంగీతమో లేక ఆటల వైపో తీసుకెళ్తుంటే...
అమ్మ, నాన్న పిచ్చోళ్ళు చదువే ముఖ్యం అంతరేంటీ...!
వాళ్ళు చెప్పిందే చేస్తున్నాం కదా... ఏమిటో!!
ఎంతటి అమాయకపు ఊహ.... ఊహల్లో ఊహ...

అందుకే ఎవరి ఊహలు వారివి.... ఊహల్లో ఊహలు....
ప్రేమలో, ఆత్మీయతలో, అబిమానంలో ఉదయించే ఊహ....
కాలంలో మార్పు రావచ్చు... కలలు మారవచ్చు....
కానీ మదిలో మెదిలే ఊహకు మాత్రం మార్పు ఉండదు
ఊహకందని జీవన వలయంలో...
ఆశావాదంతో ఊరించే ఊహల్లో మరో ఉదయం కోసం....
ఊహల్లో ఊహ.....

# కవితలు

## ఉగాది వత్సర కన్య

వచ్చింది వచ్చింది ఉగాది వత్సర కన్య
షడ్రుచుల చీరకట్టి, షడ్రుతువులు సిగను చుట్టి
చెరకు విల్లును నడుమున వడ్డాణంలా దాల్చి
మన్మధుడు వదలిన సౌభ్రాతృత్వ సుమశరాలను పంచుతూ
పూబంతులు చేమంతుల దరహాసాలను చిందిస్తూ
వచ్చింది వచ్చింది నవ్య ఉగాది వత్సర కన్య

ఆలపించ కోకిలమ్మ ఉగాది స్వాగత గీతి
స్వాగతించ మావికొమ్మ తోరణాలు కట్టి
తల ఊపుతు వేప రెమ్మ పూవాన కరుపించగ
ఆరోగ్యం, ఆనందం, సౌభాగ్యం, సౌభ్రాతృత్వం
ఈ వత్సరాన అంతా మనదే నంటూ....

రైతన్నల గాదెలు నిండగా
పాడిపంటలు పొంగిపొరలగా
బుజ్జిపాపల నవ్వు విరియగ
నవ్య భావాల కలలు కంటూ
కొత్త ఆశలకు రెక్కలు తొడుగుతూ

వచ్చింది వచ్చింది దుర్ముఖి నామ వత్సర కన్య
స్వాగాతిదాం మనమంతా తెలుగు పలుకుల కానుకిస్తూ
విశ్వశాంతి గీతి ఆలపిస్తూ, ప్రపంచ ప్రగతి కాంక్షిస్తూ...

ద్వితీయ బహుమతి పొందిన కవిత
– శ్రీమతి **లలిత గొడవర్తి**

## నేటి పర్యావరణం – నా ఆవేదన

ఓ మనిషీ ఒంటీ నీ ఆలోచన
చక్కగా చిన్నతనరంలో ఆడుకున్న
ప్రకృతిని అజ్ఞానంతో వికృతంగా మార్చావు
అభివృద్ధి పథం అఇటూ తన
అందాలన్నీ చెరిచావు
చక్కటి పంట పొలాల్ని
ఆకాశ సౌధాలు చేసేసావు
సేదతీరటానికి చల్లగా వీచే
గాలులు లేకుండా చెట్లను నరికేసావు
తాగేందుకు నీళ్ళు లేకుండా
చెరువులను బావులను పూడ్చేసావు
నువ్వు చేసిన తప్పు నీకు తెలిసేటప్పటి
దీనంగా ఏ ఆదారం లేని గాలిపటం లాగ మిగులుతావు
ఇప్పటికైనా కళ్ళు తెరిచి భావితరానికి రానున్న ముప్పుకి
ఎంతోకొంత
నీ చేతనైన ఉడతా సాయం చెయ్యి
పసిపాప లాంటి ప్రకృతిని కంటికి రెప్పలా కాయి
పంతం పట్టి చెడపక ముప్పుతో చెలగాడకోయి
వనము లేనిదే మనము లేమోయి
మనము లేనిదే మన జాతి లేదోయి
వన్య సంపద పెంచవోయి
వనరులన్నీ పొందవోయి

తృతీయ బహుమతి పొందిన కవిత
– శ్రీమతి **కోరాడ విజయ**


StrategicSystems
we define success
INFORMATION TECHNOLOGY AND
SOFTWARE SOLUTION PROVIDER
Sixth Consecutive honoree by the Inc .500|5000 magazine as the Fastest Growing companies in America.
Honored as the Fastest Growing Company in Central Ohio for the Fourth Time
Recipient of the Computer Network Design & Systems award 2013
A Tech Serve Alliance Member
Minority Business Enterprise
An Inc 500 Company
Visit us @ www.strsi.com
EQUAL OPPORTUNITY EMPLOYER
485 Metro Place South, Suite 270 Dublin OH 43017
Phone: 614-717-4774 Fax: 614-413-2832


Seasons
Greetings
IT consulting
Cloud Services
IT Quality Assurance
Customized IT Solutions
Infrastructure Management
Plant Engineering Services
MERIDIANSOFT
www.meridiansoft.com
614 340 3360
sales@meridiansoft.com

# ఉగాది వేడుకలు




















Best Wishes to TACO
21
infovision21
IT Solutions for the 21st century
6077 Frantz Road Ste 105
Dublin, OH-43017
Phone: (614) 761-8844
www.infovision21.com


MIDWEST Movies.us
Only place
to watch
All Indian movies
with Indian Refreshments
Available for birthdays parties
and all other events
contact
@screeens8.net or 6143166840
6360 Busch Blvd, Columbus, OH 43229

# ఉగాది వేడుకలు
























FARMERS
INSURANCE

**CHANDRA INSURANCE AGENCY**
*7239 Sawmill Road, Suite 205 • Dublin, OH 43016*



**SURESH CHANDRA**
Insurance Agent
schandra@farmersagent.com
(614) 923-1100

**JAGAT NAYAR**
Insurance Consultant
jagat.schandra@farmersagency.com
(614) 204-5973

HER
Realtors

**SURESH CHANDRA**
**REALTOR**

(614) 408-8090 • c (614) 327-6050
5725 Perimeter Drive • Dublin, OH 43017
suresh.chandra@herrealtors.com

# ఉగాది వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ సెంట్రల్ ఒహాయో (TACO) వారి ఆధ్వర్యంలో ధుర్మఖి నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు అధ్యక్షులు అశోకా కామినేని, ఆయన కార్యవర్గ నిర్వహణలో ఏప్రిల్ 16వ తేదీన గహానా హైస్కూల్ ఆడిటోరియమ్‌లో రంగ రంగ వైభవంగా జరిగాయి. నోరూరించే వంటకాలు, ఆహూతులని అలరించిన అచ్చ తెలుగు కార్యక్రమాలు, నృత్యగానాలు, పౌరాణిక నాటకాలు మరియూ ముఖ్య అతిధుల కళా ప్రదర్శనలతో ఈ వేడుకలు కన్నులపండుగగా జరిగాయి.

మంచి వనులకి కాలంతోపాటుగా దైవం సహకరిస్తుందనటానికి ఈ వేడుకలు చక్కని ఉదాహరణ. వాతావరణం బాగా సహకరించడం వలన ఎన్నో తెలుగు కుటుంబాలే కాకుండా మరి భారతదేశంలోని ఇతర భాషల కుటుంబాలు, అలాగే కొన్ని అమెరికన్ కుటుంబాలు రావడం ఈ వేడుకలకి ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉగాది పండగని తలపించే విధంగా కల్చరల్ టీమ్ వారు వేదికని అలంకరించిన విధానం అందరినీ అలరించింది. తీపి, పులుపు, చేదు వంటి రుచులతో తయారైన ఉగాది పచ్చడి లాగానే, విభిన్నమైన సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన ఆహుతులని అలరించాయి. తెలుగు సంస్కృతికి అద్దంపట్టే బాపూ బొమ్మలవలే చక్కనైన లంగాఓణీలు వేసుకున్న ఆడపిల్లలు వాఖ్యాతలుగా వచ్చి ఆహూతులకు స్వాగతం పలికారు.

మొదట గణేశుని ప్రార్ధనా గీతం. ఆ తరువాయి పంచాంగ శ్రవణంతో మొదలయిన కార్యక్రమాలు, చిన్న పిల్లలు చేసిన కొత్త తెలుగు సినిమా నృత్యాలతోనూ, పిల్లల ఫ్యాషన్ షో, ఆ తరువాయి సాంప్రదాయ బద్ధమైన నృత్యాలతో ఆహూతులని అలరించాయి. అలాగే టాకో మ్యూజిక్ లీగ్ మరియూ డాన్స్ లీగ్‌లలో చాలా మంది చిన్నారులు పాల్గొని బహుమతులని అందుకున్నారు. ఏడవ అక్షరమాల పోటీలలో గెలుపొందిన సుమారు నలభైమంది విజేతలు టాకో అధ్యక్షుడు, ట్రష్టీలు అలాగే అక్షరమాల కార్యవర్గ బృందం చేతుల మీదగా బహుమతులని అందుకున్నారు.

విజయకోరాడ దర్శకత్వంలో సాయిబాబా మందిరం బాలవిహార్ విద్యార్ధులు ప్రదర్శించిన పౌరాణిక నాటకం "శ్రీ వేంకటేశ్వర చరితం" వైకుంఠ ద్వారాలని తెరిచి ప్రేక్షకులందరినీ భక్తి పారవశ్యంతో ఓలలాడించి వారి ప్రశంశలని అందుకున్నది. పిన్న వయసులో సినీ నేపధ్య సంగీతంలో పేరు ప్రఖ్యాతులని పొందిన గాయకుడు నరేంద్ర సభాభవనాన్ని తన హుషారు పాటలతో ఉర్రూతలూగించాడు. గాయనీమణులు సుధా ఆకెళ్ళ మరియూ గోమతిలతో కలిసి ఎన్నో యుగళగీతాలని ఆలపించి ప్రేక్షకుల మన్ననలని చూరగొన్నారు. అభినవ అర్జునుడుగా పేరుగాంచిన శ్రీ లింగంగుంట్ల సుబ్బారావుగారి విలువిద్యా ప్రదర్శనం అందరినీ అబ్బురపరచింది. వారు ప్రదర్శించిన శబ్ధభేది, మత్యయంత్ర బేధనము, పాదములతో లక్ష్య ఛేదనము మరియూ సర్వాంగాసనము ద్వారా చేసిన లక్ష్యభేదనము ప్రేక్షకుల కరతాళధ్వనులని అందుకున్నాయి.

ఈ కార్యక్రమానికి విచ్చేసిన తానా కోఆర్డినేటర్ శ్రీ అంజయ్యగారిని టాకో కార్యవర్గం సత్కరించింది. వారు తానా ద్వారా అందస్తున్న సమాజ సేవలను, తెలుగు సంస్కృతికి చేస్తున్న కృషిని వివరించారు. తానా తరఫున అందిస్తున్న సేవలని Chair Person శ్రీనివాస్ సంగ మరియూ Seminar & Webinar Chair Person ప్రసాద్ కాంద్రు అందరికీ వివరించారు. అలాగే APNRT సభ్యులు శరత్ పుట్టి, నాగేశ్వరరావ్ మన్నె, కృష్ణ కంచర్ల, జగన్ చలసాని వివరించారు. మరియూ సురేష్ పూదోట ఆ సంస్థ అందిస్తున్న సేవలని అందరికీ వివరించారు.

టాకో అధ్యక్షులు అశోకా కామినేని తన కార్యవర్గ సభ్యులైన శ్రీకాంత్ మునగల, రాజా బొమ్మన, వెంకట్ కుపారి, దిశా వర్మ, కీర్తి కద్ర, శ్రీలత కొరాడ, ప్రసాద్ కాంద్రు, సుబ్బారావ్ కొనకళ్ళ, సుబ్బారెడ్డి కొవ్వూరి, సతీష్ కుద్ర, శశి కుప్ప, రంగనాథ్ గుళ్ళపల్లి, శ్రీకాంత్ పోతినేని, బ్రహ్మ బొల్లలతోపాటుగా, యువ కార్యవర్గ సభ్యులైన భరద్వాజ రేవూర్, శ్రీకర్ మిరియాల, రమ్య దండు, రిత్విక్ పొట్లూరి మరియూ శ్రావ్య పాటిబండ్లను వేదిక మీదికి ఆహ్వానించి ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా

నిర్వహించడానికి వారు చేసిన సేవలని కొనియాడారు. అలాగే టాకో ధర్మకర్తలైన రాధిక దేగ, రామచంద్రరావ్ రేవూర్, మురళి పుట్టి, శ్రీధర్ కేశాని మరియూ సతీష్ సింగంపల్లిలను వేదిక మీదికి ఆహ్వానించి సత్కరించారు.

చీరలు, అభరణాల దుకాణాలు, నాన్-ప్రాఫిట్ సంస్థల స్టాల్స్‌తో పాటుగా మరెన్నో విభిన్నమైన దుకాణాలు అందరినీ అలరించాయి. వచ్చిన అతిధులందరికీ నోరూరించే పంచభక్ష్యాలవంటి మామిడికాయ పులిహోర, బొబ్బట్లు, గారెలు, దొండకాయ వేపుడు వంటి నోరూరించే వంటకాలతో పొందుపరచిన భోజనాలు ఆహ్లాదపరిచాయి. సుమారు 1000 మందికిపైగా తెలుగువారు విచ్చేసి ఈ పండుగ వేడుకలకి నిండుతనం చేకూర్చారు.

## కొలంబస్‌లో తెలుగు వెలుగు

### BHT గురుకుల్ తెలుగుబడి

– **నాగేశ్వరరావు మన్నే,** ప్రిన్సిపల్, భారతీయ హిందూ టెంపుల్ గురుకుల్

జన్మభూమిని, తల్లి భాషను మరవలేమంటూ, అమెరికాలో పుట్టి పెరిగి సప్తవాసాంధ్రుల పిల్లలకు తెలుగుభాషను తద్వారా తెలుగు సంస్కృతీ సాంప్రదాయాలను పరిచయం చేసి మననం చేయించి, నిష్ణాతులను చేయాలనే సత్సంకల్పంతో మాతృభాష పట్ల మక్కువ కలిగినన ఔత్సాహికుల సహకారంతో 2009వ సంవత్సరం నుండి నిరంతరాయంగా నడపబడుతున్న గురుకుల్ తెలుగుబడి, కొలంబస్ చిన్నారులకు తెలుగు మాట్లాడడం, చదవడం, రాయడం నేర్పించాలనే ఉద్దేశ్యంతో గత 8 సంవత్సరాలుగా భారతీయ హిందూ దేవాలయం మరియు స్వచ్ఛంధ ఉపాధ్యాయుల సహకారంతో ప్రతి ఆదివారము ఈ



**BHT** గురుకుల్ తెలుగుబడి ఉపాధ్యాయులు, విద్యార్థులు

బడి నడుపబడుతుంది,.

150 మంది విద్యార్థినీ, విద్యార్థులతో 20 మంది స్వచ్ఛంద ఉపాధ్యాయులతో 1వ తరగతి నుండి 6వ తరగతి వరకు విజయవంతంగా గత 13 సంవత్సరాలుగా నడపబడుతున్న తెలుగు పాఠశాల ముఖ్య ధ్యేయం ప్రతి విద్యార్థి సులభంగా తనంతట తానుగా తెలుగులో మాట్లాడడం, చదవడం, వ్రాయడం చేయగలగడం. ఈ లక్ష్యాన్ని తెలుగు బడి 100% సాధించింది అని గర్వంగా చెప్పుకోగలం.




ఈ తెలుగు బడులు విజయవంతముగా నడపడానికి స్వచ్ఛంద ఉపాధ్యాయులు శ్రీయుతులు మన్నే నాగేశ్వరరావు, బత్తుల వేణు, పోలిన శ్రీనివాస్, వంగూరి రవి, రావిపాటి వేణు, పండరి శ్రీధర్, ఈదుపుగంటి అనిత, నందిగం అమరేంద్ర, సురవరపు వెంకటరమణ, వేగేశ్న శ్రీధర, ఇరుకులపాటి పూర్ణచంద్రరావు, కాశీచయనుల సుబ్రహ్మణ్యం మూలగపాటి విజయ, కోపుల లతా, పోలిన జయశ్రీ, పరుచూరి ఆశ, దేవరెడ్డి వినీల, కళ్ళే భాస్కర్, కన్నెపల్లి రామారావు, మన్నే రాధికా, గాడేపల్లి సుబ్బారావు, కనక సంధ్య, కర్నాటి కిరణ్, బత్తుల సందీప్, ఎల్లెన్దుల మనీత్, మన్నే ధర్షిణి మరియు బత్తుల ప్రణీత.



భారతీయ హిందు దేవాలయం సాంస్కృతిక దినోత్సవం సందర్భంగా (Cultural Day) వేసిన **"ముత్యాలహారం"** (మర్యాదరామన్న కథ) నాటిక.

ఆహుతులను విశేషంగా ఆకట్టుకొంది. 200 యేళ&ళ నాటి వేషభాషలను ఆనాటి ఆహార్యాలను విద్యార్థులు చక్కగా ప్రదర్శించి చూపించారు. స్వచ్ఛమైన తెలుగు సంభాషణల్ని ఎలాంటి అమెరికన్ యాస లేకుండా చక్కగా పలికి అందరి మన్ననలను అందుకున్నారు.

పిల్లలకు తెలుగు నేర్పించడం వారి తల్లిదండ్రుల బాధ్యతే కాదు పిల్లలకు వారి ఇవ్వగలిగే నిజమయిన కానుక

తెలుగు చదవండి, చదివించండి, మాట్లాడండి





# BEST BRAINS

ABACUS ❖ MATH ❖ ENGLISH ❖ GK

as low as **$89*** per month

*Limitations apply

## CERTIFIED TEACHERS
## COMMON CORE CURRICULUM

| | |
|---|---|
| **ABACUS** | Can your child calculate 394 x 487 within a matter of seconds without a calculator? Yes, we can improve your child's speed and accuracy in math while developing his/her photographic memory. |
| **MATH** | Is your child bored of repetition? Our non-repetitious program challenges and motivates your child to learn and love math. |
| **ENGLISH** | Is your child getting enough nourishment in English? Our English program includes Reading Comprehension, Intensive Writing, Spelling, Vocabulary and Grammar to help your child excel in all areas of English. |
| **G.K.** | Does your child learn beyond what is taught in school? We provide the first and only available GK program in the U.S. designed to make your child a global competitor. |
| **HW HELP** | Our dedicated teachers can help your child complete their homework at our centers. With scheduling flexibility and consistent quality, your child can finish their work when they need to, so they can have fun and enjoy with you at home. |
| **ACT/SAT** | Our Long Term Prep program is geared for grades 6 to 9. Whether your child plans to take the SAT, the ACT, or both, we've developed a comprehensive, content-based program to help our student develop the skills necessary to succeed in the high-stakes world of college admissions testing. |

www.facebook.com/bestbrainscolumbusohio

**DUBLIN**
2760 Festival lane (Sawmill & Rt 161),
Dublin, OH 43017.
columbus@bestbrains.com
**614-427-0000**

**POLARIS**
8893 Commerce Loop Drive
(S.Old St & Polaris Pkwy)
Columbus, OH 43240
polaris@bestbrains.com
**614-427-0000**

**www.bestbrains.com**

# దాసరి **అమరేంద్ర గారితో**

## సాహితీ సాయంత్రం

రచన : శ్రీమతి **అనిత వెనిగళ్ళ**



ప్రముఖ కధారచయిత, సాహితీవేత్త, యాత్రా రచయిత దాసరి అమరెంద్రగారు కొలంబస్ విచ్చేసిన సందర్భంగా జూన్ నెల 23వ తేదీన టాకో (Telugu Association of Central Ohio) ఆధ్వర్యంలో సాహితీ సమావేశాన్ని నిర్వహించారు. అమరేంద్రగారు నిరంతర అన్వేషి. కధలు, కవితలు, యాత్రా సాహిత్యం, సాహితీ వ్యాసాలు, రూపకాలు, రేడియో ప్రసంగాలు, ఇంటర్వ్యూలు, అనువాదాలు చేసిన బహుముఖీనుడు జీవితం సాహిత్యం వేరేవేరు కావు. పరస్పర




ఆధారితాలు అని గాఢంగా నమ్మిన మనిషి.

"నా జీవితంలో సాహిత్యం" అనే అంశంపై సుమారు 40 నిముషాలు అనర్గళంగా ప్రసంగించారు. అమరేంద్ర తన జీవితంలో ఏ వయసులో సాహిత్యం ఏఏ రూపాలలో ఏఏ దారులలో ప్రవేశించిందో, ఆ సాహిత్యం వివిధ ప్రక్రియలతో తనపై ఎలాంటి ప్రభావాన్ని చూపింది, తన వ్యక్తిత్వాన్ని, జీవితాన్ని,, దృక్పధాన్ని ఎంతలా మార్చిందో సవివరంగా మాట్లాడారు. జీవితంలో సాహిత్యపు బాసట ఎంత ముఖ్యమో, చదవడం ఎంతటి అవసరమో, చదివిన దానిని జీవితానికి అన్వయించుకోవడం ఎంత ఆవశ్యకమో వివరించారు. ఆ రోజు బుధవారం అయినా (Working Day) దాదాపు 30 మందికి పైగా సాహిత్యాభిమానులు, కధాప్రియులు, రసగ్నులు




ఏ కార్యక్రమానికి హాజరై తమ సాహిత్యాభిలాషను చాటుకున్నారు. ఉపన్యాసానంతరం సాహిత్యంలోని వివిధ ప్రక్రియలకు సంబంధించి వారి వారి సందేహాలకు తృప్తికరమైన సమాధానాలు పొందారు.

టాకో అధ్యక్షులు శ్రీ అశోక కామినేనిగారు కార్యక్రమానంతరం అమరేంద్రగారికి జరిపిన సముచిత సత్కారంతో సభ ముగిసింది.



# SILICON ANDHRA MANABADI

My name is Srinivas Boddu and I am the coordinator for SiliconandhraManabadi. We volunteer to teach Telugu for the kids. We have successfully completed first year in Columbus center and entered into second year with the support of everyone.



## ManaBadi Mission:

The greatest and most powerful gift a parent can give their children is to pass their language and culture. Literacy in the mother tongue strengthens cultural identity and heritage. The mother tongue plays a very important role in developing thoughts, shaping experiences, exploring customs, and articulating values.. Its pride lies in its evolutionary expansion to suit every form of expression.SiliconAndhra started ManaBadi Telugu classes in April 2007. At present over 6200 students across 35 states in USA, 12 countries outside USA are learning Telugu with great interest. The parents and grandparents are thrilled about the results.

Focus on all aspects – reading, writing and speaking.Definite Course Outline and Material for each level with formal tests to assess students' performance.Books and Materials are prepared with support and guidance from highly reputed Telugu Linguists and Professors from Central Institute of Indian Languages (Mysore) and Sri PottiSriramulu Telugu University (Hyderabad).

## Recognitions:

**Affiliation** : SiliconAndhraManaBadi is affiliated with PottiSreeramulu Telugu University, Hyderabad, Telangana. ManaBadi students in

Level 3 and Level 5 write PottiSreeramulu Telugu University exams to earn Telugu University credits.

**Accreditation** :SiliconAndhraManaBadi program is accredited by WASC.

**World Language Course** SiliconAndhraManaBadi program is recognized by several school districts in U.S. as World Language Course.

### Achievements from Columbus Center:

- MeenakshiKappagantulaparticipated in TACO Aksharamalafrom Manabadi and won the first prize in Written test from Level 2B and First prize in Story telling from Level 2.
- Columbus Manabadi last year kids pass percentage was above 90%
- Columbus Manabadi center kids went to Matalata nationals competitions.
- We encourage Manabadi kids to participate in all the activities conducted by TACO and other organizations.

**Teachers:** We Thank the teachers for their volunteer services for Manabadi.Rama Prathipati for Prasunam, Gayatri Kappagantula for Pravesam, Jyothi Bobbili for Balabadi 2,Sudha Allada for Balabadi 1

Every year the classes commence in early September and finish by end of May. Every class is 2 hours (except for BalaBadi classes which are only 90 minutes). There will be only one class per weekend (Sunday). Thank you for all the parents for their support and encouragement.





# శ్రీ సాయి బాల విహార్ తెలుగు బడి

–శ్రీమతి **విజయ కొరాడ**

"సంస్కృతములోని చక్కెర పాకంబు
అవర భాషలోని అమృత రాశి
కన్నడంబులోని కస్తూరి వాసన
కలసిపోయే తేట తెలుగు నందు!"

అని మిరియాల రామకృష్ణ కవిగారు అన్నట్లు, సంస్కృతమునందలి తియ్యతనమును, తమిళభాషలోని అమృతత్వమును, కన్నడ భాషలోని సుమధుర పరిమళమును, ఇలా తేనెలుకుతూ రుచి అభిరుచి అన్నింటిని ఒకే దానిలో కలగలిసిన మధురాతి మధురమైన మన మాతృభాష "మన తెలుగు భాష".

2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశంలో అత్యధికంగా మాట్లాడే భాషల్లో హిందీ, బెంగాలీ భాషల తరువాత మూడవ స్థానంలోను, ప్రపంచ భాషల్లో పదిహేనవ స్థానంలోను నిలిచింది మన తెలుగు భాష. ఆగస్టు 29వ తేదీని ప్రపంచ వ్యాప్తంగా తెలుగుభాషా దినోత్సవముగా గుర్తించి జరుపుకోవటం తెలుగు వారిగా గర్వించదగిన విషయం.

అసలు "తెలుగు" అనే పద విషయం మీద చాలా భిన్న అభిప్రాయాలు ఉన్నాయి. మొదట మన తెలుగు ప్రాంతమును మూడు ప్రసిద్ధ శైవక్షేత్రాల మధ్య ఉన్న ప్రాంతము. కాబట్టి "త్రిలింగ" ప్రాంతమని పిలిచేవారట. అదే కాలక్రమమున "త్రిలింగ". "తిలింగ", "తెలుంగు", "తెలుగు"గా రూపాంతరము చెందింది అని అభిప్రాయము. ఏది ఎలా వచ్చినా యాబది ఆరు అక్షరములతో మరియు ద్విత్వాక్షరములతో కూడిన మన భాషని "ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్" అని అంటారు.

మన కళ్ళముందు మన భాష ఎన్ని విధాలుగా కనుమరుగవుతున్నదో అందరికి తెలిసిన విషయమే కదా! క్రొత్తగా చెప్పవసిందేమున్నది? మన దేశంలో అయితే పరాభాషా వ్యామోహంతో పిల్లలను ఇంగ్లీష్ కాన్వెంట్లలో చదివిస్తూ, పెద్దలు పిల్లలూ ప్రతి చిన్న విషయానికి ఇంగ్లీష్ (ఆంగ్ల) పదములు ఉపయోగిస్తూ మన తెలుగుని, తెలుగు పదాల మాధుర్యమును భావి తరాలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారు. ఎంత బాధపడవలసిన విషయం? ఇక ప్రవాసాంధ్రులుగా పరాయి దేశాలకు వచ్చిన వారికి, వారి పిల్లల సంగతి ఏమిటి? ఎంతో ఘనమైన సాహిత్య, సాంస్కృతిక భాండాగారమైన, ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యమున్న భాషకు వారసులమైన మనం చేస్తున్నదేమిటి?

తెలుగుభాష మాతృభాషగా ప్రపంచ వ్యాప్తంగా భూమి




శ్రీ సాయి బాల విహార్ తెలుగు బడి

నలుమూలలా ఉన్నారు మన తెలుగువారు. అలా ప్రపంచంలోని ఉత్తర అమెరికా దేశంలో ఒహియో రాష్ట్రంలోని కొలంబస్ పట్టణములో ఉడతా సాయంగా మొదలైనదే "సాయి బాలవిహార్" తెలుగు బడి. భావితరాలకు మన భాషా సంస్కృతి దూరం కాకూడదు అనే ముఖ్యోద్దేశ్యంతో మాతృభాషాభిమానుల ఆధ్వర్యంలో "శ్రీ సాయిబాబా మందిరం" సంపూర్ణ సహకారంతో నిర్వహించబడుతున్నది ఈ "శ్రీ సాయి బాలవిహార్". ప్రతి శనివారం స్వచ్ఛంద ఉపాధ్యాయుల సహకారంతో తరగతులు నిర్వహిస్తున్నారు. ఐదు సంవత్సరముల పిల్లలతో మొదలై, హైస్కూల్ పిల్లల వరకు, ఇక్కడ పెరుగుతున్న వారికి తెలుగు భాష మాధుర్యాన్ని పరిచయం చేస్తూ తెలుగులో మాట్లాడటం, వ్రాయటం, చదవటం నేర్పుతూ, దానితోపాటు నీతిపద్యాలూ, మన కళలు, సంస్కృతి, నాటిక నాటకములే కాకుండా వివిధ పాఠ్యాంశాలు తెలుగు తరగతులకు వస్తున్న పిల్లలు, పంపిస్తున్న పెద్దలు, సహకరిస్తున్న ప్రతి ఒక్కరు ప్రశంసనీయులు. దయచేసి ప్రతి తెలుగు వారు వారి పిల్లలకు తెలుగు నేర్పుటకు మాతో సహకరించండి.

తెలుగు జాతి మనది, నిండుగా వెలుగు జాతి మనది. తెలంగాణా మనది, సర్కారు నాది, రాయలసీమ మనదే మనదే! అని ఒక సినిమాలో డా.సి. నారాయణ రెడ్డి గారు వ్రాసినట్లు అందరం ఒక్కటై తెలుగును భావితరాలకు అందిద్దాం. రండి! రండి! తెలుగును తరతరాలుగా ఉండేలా చేద్దాం. మన భాషను, సంస్కృతిని కాపాడుకుందాం!

ధన్యవాదములు

ఇట్లు

**శ్రీ సాయిబాలవిహార్ తెలుగు జట్టు**




*తెలుగుబడి ఉపాధ్యాయులు : గౌతం పరుచూరి, విజయ కోరాడ, గాయత్రి కప్పగంతుల, కల్పన కంభం, సీత చేజెర్ల, పూర్ణిమ తుమ్మల, పద్మజ మెడిచర్ల, శైలజ, ఉమ కూరగాయల, శ్రీలత గట్టికొప్పల, పూర్ణిమ బాడే, ప్రసన్న, దేవి, కళ్యాణి, సృజన, స్రవంతి, సింధు, సాయి ఛిద్రూపి.*

ఏ దేశమేగినా ఎందు కాలిడినా,
పొగడరా నీ తల్లి భూమి భారతిని,
నిలుపరా నీ జాతి నిండు గౌరవము



శ్రీ సాయి బాలవిహార్ విద్యార్థులు సమర్పించిన శ్రీ వెంకటేశ్వర చరితము నాటకము

Badminton Competition
conducted on March 19th, 2016

# ఆటల పోటీలు

Carroms & Chess Tornament
conducted on April 2nd, 2016







































Table Tennis Tornament
conducted on Feb. 27th, 2016

# ఆటల పోటీలు


































Cricket Tornament
conducted on July 30th, 2016

# ఆటల పోటీలు

Volley Ball Tornament
conducted on Aug. 21st, 2016


















TACO PICNIC






















To the Telugu Association of Central Ohio members and their families. Remember to include us in your plans for high end fashion / traditional silk selections in Sarees. Please contact...

**KALYANI RACHURI**
614-439-4105
614-799-2535


*best wishes from:* Kalamandir (Symbol Of South) | mandir | KANCHEEPURAM Vara Mahalakshmi Silks

Best Wishes to TACO

Infovision21
*IT Solutions for the 21st century*

6077 Frantz Road Ste 105
Dublin, OH-43017
Phone: (614) 761-8844

www.infovision21.com



# బాపు

- శ్రీలత రేవూరి

సత్తిరాజు లక్ష్మీనారాయణ అంటే చాలా మందికి తెలియకపోవచ్చు కాని బాపు అంటే తెలియని వారుండరు అనటంలో అతిశయోక్తిలేదు. చిత్రలేఖనంలో బాపుగారికి ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. తెలుగుతనం నిలిచి ఉన్నంతకాలం ఆయన బొమ్మలు నిలిచిపోతాయి. అలాంటి వాటిల్లో కొన్ని తెలుగుతల్లి, స్వాగత నమస్కారం అమ్మాయి, ముస్తాబయ్యే ఆడపడుచు, శ్రీరామపట్టాభిషేకం, కృష్ణుడు, భాగవత ఘట్టాలు.... ఇలా ఎన్నో ఎన్నెన్నో మన చిన్నతన్నాన్ని ఎప్పుడూ గుర్తుచేసి ఆయన సృష్టించినదే 'బుడుగు' పాత్ర.

ఈ కళాకారుడి జననం డిసెంబరు 15, 1933న పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురంలో జరిగింది. శ్రీ సత్తిరాజు వేణుగోపాలరావు మరియు శ్రీమతి సూర్యాకాంతంగారి 5గురి సంతానంలో బాపుగారు మూడవవారు. వాళ్ళ నాన్నకి గాంధీజీగారంటే అమిత మక్కువ అందుకని ముద్దుగా బాపు అని పిలిచేవారు. ముద్దు పేరే వాడుక పేరు క్రమేణా ఆ పేరుతోనే ఆయన ప్రముఖులైనారు.

బాపుగారు మద్రాసు కళాశాలనుండి డిగ్రీ పట్టా పొందారు. మద్రాసులో చదువుకొనే రోజుల్లో బాపుగారు ఖర్చుల నిమిత్తం దాచుకున్న డబ్బులతో పుస్తకాలు కొనుక్కొని చదివేవారు. 1945లో ఆంధ్రపత్రికకు వ్యంగ్యచిత్రాలు, బొమ్మలువేస్తూ కొంతకాలం పనిచేసారు. రామాయణ మహాభారత కావ్యాలను, ఆ పాత్రలను తన బొమ్మల రూపంలో ప్రాణప్రతిష్ఠ చేసారు. భద్రాచలం, కోటప్పకొండ గుళ్ళల్లో రామాయణంకి చెందిన కుడ్య చిత్రాలను ఇప్పటికీ మనం చూడొచ్చు. 1979లో తి.తి. దేవస్థానానికి ఆస్థాన చిత్ర కళాకరుడిగా ఉన్నారు.

అచ్చమైన తెలుగు అమ్మాయిని లేదా అందమైన మగువని తన బొమ్మలలో మలచిన తీరు ఎంతగా ముద్రించబడింది అంటే ఇప్పటికీ కవులు మగువల అందమైన వర్ణనలో వాడే ఉపమానాల్లో 'బాపుగారి బొమ్మ' ఒకటిగా చేరిపోవటం. అవసరం ఉన్నా లేకపోయినా రోజుకి కనీసం ఒక్క బొమ్మ అన్నా తప్పనిసరిగా వేసేవారు. బాపుగారు చాలా సాధారణ మనిషి.

రమణగారి పేరు జత చేరనిదే బాపుగారి పేరుకు పరిపూర్ణత్వం లేదు. ఇద్దరు నర్సాపురం మరియు మద్రాసులో కలిసి విద్యాభ్యాసం చేసారు. వీరిద్దరి స్నేహం ఆ బంధానికి గర్వకారణం. 1956లో బాపుగారు శ్రీమతి భాగ్యవతిని, రమణగారు శ్రీమతి శ్రీదేవిని వివాహం చేసుకున్నారు. మద్రాసులో వీరి రెండు కుటుంబాలు ఒకే ఇంట్లో కలిసి ఉండేవి. బాపుగారికి ముగ్గురు సంతానం కాగా రమణగారికి ఇద్దరు.

'సాక్షి' సినిమాద్వారా తన దర్శకత్వం ప్రతిభని చిత్రసీమకి పరిచయం చేసారు. తెలుగుతనాన్ని, తెలుగు సంస్కృతిని చాలా



అందంగా తమ సినిమాల ద్వారా చూపించి మన మనసుకి దగ్గరచేసి వారు కూడా మనకి దగ్గరయ్యారు.

బాపు రమణగారి సమన్వయంలో వచ్చిన చిత్రాల్లో కొన్ని 'సాక్షి', "సీతాకళ్యాణం', 'త్యాగయ్య', 'పెళ్ళిపుస్తకం' మరియు 'శ్రీరామరాజ్యం' అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ప్రదర్శించబడ్డాయి. ఎంత ఎత్తుకి ఎదిగినా ఒదిగి ఉండటానికి ఒక ఉదాహరణ వీరు పెద్ద చిన్న అని తేడా లేకుండా తోటి కళాకారులందరిలో ఒకరిగా కలిసిపోయి వారితో సరదాకా ఉండటం.


'ముత్యాలముగ్గు', 'మిస్టరు పెళ్ళాం', చిత్రాలకు జాతీయ అవార్డులు, 'బాలరాజకథ', 'అందాలరాముడు', 'ముత్యాల ముగ్గు', 'పెళ్ళిపుస్తకం', 'మిస్టరుపెళ్ళాం', 'శ్రీరామరాజ్యం' చిత్రాలకు నంది అవార్డులు లభించాయి.

ప్రతిష్టాకరమైన రఘుపతి వెంకయ్య అవార్డును 1986లో బాపుగారు అందుకున్నారు. 2013లో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ'తో సత్కరించింది.

బాపు-రమణగార్లు తెలుగులోనే కాకుండా హిందీలో కూడా సినిమాలు చేసారు. 2011లో బాపుగారి చిన్ననాటి స్నేహితుడు రమణగారు చనిపోగా, 2013లో ఆయన భార్య మృతి చెందారు. అంతటి బాధలో కూడా బాపుగారు తన బొమ్మలువేసే కళని మటుకు వదల్లేదు. చివరిదాకా తన కళతోనే, కళలోనే జీవించారు.

బాపుగారు రామభక్తులు, ఆయన రాముడిని తన గురువుగా భావించేవారు. వారి కథల్లోనే కథానాయకుడి పాత్రకు ఎక్కువగా రాముడి పాత్రను పోలి ఉంటాయి. ఈయన దర్శకత్వం వహించిన 'శ్రీరామరాజ్యం' యాధృచ్ఛికంగా తన ఆఖరి చిత్రమయ్యింది. ఈ చిత్రాన్ని తన చిన్ననాటి మిత్రుడికి అంకితమిచ్చి ఆయన స్నేహాన్ని చూపించుకున్నారు.

మన తెలుగుతనం, సంస్కృతి ఉన్నంతకాలం  బాపుగారి చిత్రకళ అలాగే తెలుగు కళామతల్లికి వీరు చేసిన సేవ చిరస్థాయిగా నిలిచిపోతాయి. బాపుగారికి సాటి మరెవరులేరు. ఈ పరిపూర్ణ వ్యక్తి మరణం భౌతికంగా 2014లో జరిగినా ఆయన జ్ఞాపకాలు ఎప్పటికి సుస్థిరంగా అందరి తెలుగువారి హృదయాల్లో పదికాలాలపాటు పదిలంగా ఉంటాయి. ఆ మహనీయుడికి మనందరి తరపున ఇదే నా గౌరవ వందనం.







# శ్రీ ఉన్నవ హనుమంతరావు గారి సన్మాన ఛాయాచిత్రాలు

టాకో కమిటీలో సభ్యునిగా పనిచేస్తూ కొలంబస్ నుంచి కాలిఫోర్నియాకు వెళ్ళుతున్న సందర్భంగా ఆయన అందించిన కృతజ్ఞతా పూర్వకంగా టాకో వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతు చాలా మంది ప్రముఖులు ప్రసంగించారు.











REAL ESTATE PROFESSIONALS

**Prasad Kota**
**614.371.1516**
**Licensed Realtor and Investor**

**Primas Properties**
**Real Estate Services**

http://www.primasproperties.com
prasad@primasproperties.com

Century 21 Capital
Gold
4227 Avery Road
Hilliard, Ohio 43026
614.876.2121

*Commercial Property Management*
*Residential Investments Consulting*

*Free Buyers representation*
*Free Investment Consulting*
*Never Satisfied until you are!!!*

# HELP TO OTHERS



















# Want to Buy a House ?

Trust your house buying experience to Realtor of repute.
Highly satisfied customers without single exception.
Excellent references. Try me first. Unparalled service
also offering profitable investment opportunities



**Y.P. Rao**
Transaction Realty
614-323-6553
yprao@hotmail.com

**A grade ahead**™
» formerly MathWizard

**You could win a free month of tuition!**

Don't forget to connect with us on social media!
Check out our Twitter and Facebook pages for
- Updates on education
- Tips for helping your student succeed
- Exciting news from A Grade Ahead

Win one free month of tuition!*

On December 1st, one of our followers will win one free month of tuition from A Grade Ahead.
All you have to do to enter is like our Facebook page and/or follow us on Twitter! *Free month of tuition is for one subject for one student
A Grade Ahead of Central Ohio | 10202 Sawmill Pkwy | Powell, OH 43065
614.389.3830 | agradeahead.com

**Tandoori Grill**
Casual Dining

**Buffet, Delivery & Catering!**

808 Bethel Rd, Columbus OH 43124
Tel- (614) 326 3777, Fax- (614) 326 1975
tandoorigrillcolumbus@yahoo.com
www.tandoorigrill.biz

**Apna Bazaar**
Halal

Halal Meat, Groceries, Carry Out Food & Catering

810 Bethel Rd Columbus, OH 43214
Tel: 614-326-2762 (apna) Fax: 614-326-1975
apnabazaarcolumbus@yahoo.com www.apnabazaar.biz

# Intractive Session with AP Government Team On Promoting School Education in Andhra Pradesh









# LIGHTS Charity Cricket League









# Back Pack Donation Programme










## TACO TEAM AT INDIAN FESTIVAL




NEW YORK LIFE






## A Time To Celebrate Life.
## A Time To Safeguard Life.

**I'm here to help you plan for the future so you can continue all the good you do in your life.**



**Erik Brown**
**Agent, New York Life Insurance Company**
CFP®

**Phone: (614) 659-8243**
**browne@ft.newyorklife.com**

**New York Life Insurance Company**
5455 Rings Rd, Ste 200
Dublin, OH 43017

At New York Life, we want to ensure that the warmth and glow of Diwali celebrations for you and your family endure all year round.

Happy Diwali

1670296 CV EXP: 12/31/2015

**Life Insurance. Retirement. Investments.**

KEEP GOOD GOING

NEW YORK LIFE

# ERPA

***An Inc 500 and CMMI Level 3 Appraised Company***

## ERP Analysts
## We do IT



ERP Application service provider located in Dublin, OH

- Oracle Platinum Partner
- ISO 9001 & 27001 certified Corporate
- The Best Places to Work
- Minority Business Enterprise (MBE)
- GSA Schedule 70 holder
- Inc 500 fastest growing privately held

### SPONSOR KIDS

**ERPA Family and friends founded Sponsor Kids Foundation to educate and support unfortunate kids across the world.www.sponsorkids.org**

### Contact ERPA


**Primary Business Address**
**425 Metro Pl N**
**Suite 510**
**Dublin, OH 43016**

**Phone: (877) 666 ERPA**
**Fax: (888) 432 0204**
**E-mail: info@erpanalysts.com**
**Web: www.erpanalysts.com**


ORACLE Platinum Partner · CMMI LEVEL 3 · GSA · COLUMBUS BUSINESS FIRST BPTW 2015 BEST PLACES TO WORK · BEST AND BRIGHTEST COMPANIES TO WORK FOR · Inc. 500